بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 05.04.2024 (Telugu)**

# పవిత్ర ఖుర్ఆన్, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసుల మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం పలు దుఆలు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 05.04.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. గత ఖుత్బా జుమాలో నేను హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పంక్తుల ఆధారంగా దుఆ (ప్రార్థన) అంశంను ప్రస్తావించితిని. దానినే నేడు కూడ కొనసాగింతును. నేను నిస్సహాయుని ప్రార్థనలను వింటానని అల్లాహ్ తఆలా తెలుపుతున్నాడు. నిస్సహాయుడు అనగా అచేతనుడే కాదు అన్ని రకాల దారులు మూసుకుపోయిన వ్యక్తి అనబడును. కావున మనం అల్లాహ్ తఆలా ఆస్థానంలో దుఆ కొరకు మోకరల్లినప్పుడు ఇలాంటి పరిస్థితి కల్పించుకొని మోకరిల్లవలెను. నువ్వు తప్ప మాకు మరెవరు లేరు, నీపైనే మా ఆధారం, నమ్మకమని అల్లాహ్ తఆలా ఆస్థానంలో దుఆ చేయండి.

తమ దుఆలు ఆమోదం పొందాలని ఆశిస్తున్నచో నిస్సహాయ స్థితిని కల్పించుకోవలెననే విషయంను ప్రతి అహ్మదీ మంచిగా గుర్తుంచుకోవలెను. ఇప్పుడు నేను కొన్ని పవిత్ర ఖుర్ఆన్, హదీసుల మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం దుఆలను చదివి వినిపింతును. వీటిని ఎల్లప్పుడు శ్రద్ధతో చదవవలెను. అన్నిటికంటే ముందు ఫాతిహా అధ్యాయమున్నది. నమాజ్‌లోనే కాక మిగతా సమయాలలో కూడ దీనిని పఠించవలెను. దీనిని మంచిగా అర్థం చేసుకొని పదే పదే చదవడంతో మానవుడు అల్లాహ్ తఆలా సమీపానికి చేరుకుంటాడు. ఇలాగే పవిత్ర ఖుర్ఆన్‌లో మరో దుఆ గలదు.

رَبَّنَاۤ اٰتِنَا فِی الدُّنۡیَا حَسَنَۃً وَّفِی الۡاٰخِرَۃِ حَسَنَۃً وَّقِنَا عَذَابَ النَّارِ۔ (అల్ బఖరహ్:202)

ఇంకా ప్రస్తుతం చాలా దుఃఖం, బాధాతప్త మనస్సుతో ఈ క్రింది దుఆను కూడ చదవవలెను.

رَبَّنَاۤ اَفۡرِغۡ عَلَیۡنَا صَبۡرًا وَّثَبِّتۡ اَقۡدَامَنَا وَانۡصُرۡنَا عَلَی الۡقَوۡمِ الۡکٰفِرِیۡنَ (అల్ బఖరహ్:251)

ఇలాగే ఈ క్రింది దుఆలను పదే పదే పఠించవలెను. (అల్ బఖరహ్:287)

رَبَّنَا لَا تُؤَاخِذۡنَاۤ اِنۡ نَّسِیۡنَاۤ اَوۡ اَخۡطَاۡنَا ۚ رَبَّنَا وَلَا تَحۡمِلۡ عَلَیۡنَاۤ اِصۡرًا کَمَا حَمَلۡتَہٗ عَلَی الَّذِیۡنَ مِنۡ قَبۡلِنَا ۚ
رَبَّنَا وَلَا تُحَمِّلۡنَا مَا لَا طَاقَۃَ لَنَا بِہٖ ۚ وَاعۡفُ عَنَّا ۟ وَاغۡفِرۡ لَنَا ۟ وَارۡحَمۡنَا ۟ اَنۡتَ مَوۡلٰٮنَا فَانۡصُرۡنَا عَلَی
الۡقَوۡمِ الۡکٰفِرِیۡنَ

ఇంకా విశ్వాసం దృఢపడుటకు ఈ క్రింది దుఆ కూడ చాలా చదవవలెను.

(ఆలె ఇమ్రాన్:9) رَبَّنَا لَا تُزِغۡ قُلُوۡبَنَا بَعۡدَ اِذۡ هَدَيۡتَنَا وَهَبۡ لَنَا مِنۡ لَّدُنۡكَ رَحۡمَةً ۚ اِنَّكَ اَنۡتَ الۡوَهَّابُ

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పలు దుఆలను ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒకసారి హజ్రత్ అబూబక్ర్ (రజి)కు నమాజ్‌లో చదివే ఈ దుఆ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పించిరి.

اللّٰهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي ظُلْمًا كَثِيرًا وَلَمْ يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ، فَاغْفِرْ لِي مَغْفِرَةً مِّنْ عِنْدِكَ، وَارْحَمْنِي إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ ۔ (بخاری کتاب الاذان باب الدُّعَاءِ قبلَ السَّلَامِ)

(బుఖారీ కితాబుల్ అజాన్ బాబ్ అద్దుఆఇ ఖబ్లస్సలామి)

అనగా ఓ అల్లాహ్! నేను నా ప్రాణంపై చాలా ఎక్కువ దౌర్జన్యం చేశాను. నువ్వు తప్ప మరెవ్వరు పాపంను క్షమించలేరు. కావున నువ్వే నన్ను క్షమించుము. నన్ను కరుణించుము. నిశ్చయంగా నువ్వే చాలా క్షమించువాడవు, పదే పదే కరుణించువాడవు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏదేని విషయంలో ఇబ్బంది ఎదురైనప్పుడు వారు స.అ.స. ఈ క్రింది దుఆ చేసేవారు.

يَا حَيُّ يَا قَيُّومُ بِرَحْمَتِكَ أَسْتَغِيثُ

(మిష్కాతుల్ మసాబీహ్ కితాబుద్దఅవాత్)

అనగా ఓ సంపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వస్థితి కారణుడా! తన కరుణతో నాకు సహకరించుము.

ఈ దుఆలే మన జీవితంలో మార్పులను సృష్టించగలవు. ఇవి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు. కనీసం వీటి అనువాదం గుర్తు చేసుకొని లేదా వీటి భావం అర్థం చేసుకొని ఈ విధంగా మనం కూడ దుఆ చేయవలెను.

ఇలాగే బుఖారిలో మరో దుఆ ఇలా లభిస్తుంది.

اَللّٰهُمَّ اجْعَلْ فِي قَلْبِي نُوْرًا، وَفِي بَصَرِي نُوْرًا، وَفِي سَمْعِي نُوْرًا، وَعَنْ
يَمِيْنِي نُوْرًا، وَعَنْ يَسَارِي نُوْرًا، وَفَوْقِي نُوْرًا، وَتَحْتِي نُوْرًا، وَأَمَامِي نُوْرًا، وَخَلْفِي نُوْرًا، وَاجْعَلْ لِي نُوْرًا

అనగా ఓ అల్లాహ్! నా హృదయంలో జ్యోతిని పూరించుము, నా చూపు, తెలివి తేటలలో కాంతిని పూరించుము. నా వినికిడిలో కాంతిని పూరించుము, నా కుడి వైపు కూడ కాంతిని పూరించుము, నా ఎడమ వైపు కూడ కాంతిని పూరించుము, నాపైన కూడ కాంతిని పెట్టుము, నా క్రింద కూడ కాంతిని పెట్టుము. నా ముందట కూడ కాంతిని పెట్టుము, నా వెనుక కూడ కాంతిని పెట్టుము. నా కొరకు కాంతినే కాంతిని నింపుము.

వారి స.అ.స. మరో దుఆ ప్రస్తావన ఇట్లు లభిస్తుంది.

اَللّٰهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ مُنْكَرَاتِ الْأَخْلَاقِ وَالْأَعْمَالِ وَالْأَهْوَاءِ (తిర్మిజి)

అనగా ఓ నా అల్లాహ్! నేను చెడు ప్రవర్తనలు, దుష్కార్యముల నుండి మరియు దుష్ట కోరికల నుండి నీ శరణం కోరుతున్నాను.

ఇది చాలా సంక్షిప్త దుఆ. ఈ దుఆను మానవుడు చాలా దుఃఖంతో చేసినచో అనేక దుష్టత్వములు దూరమై సత్కార్యముల అనుగ్రహం లభిచును.

ఇలాగే శత్రువుల దుష్ట సంకల్పములకు విరుద్ధంగా దుఆ ఇట్లు గలదు.

اَللّٰهُمَّ إِنَّا نَجْعَلُكَ فِي نُحُورِهِمْ، وَنَعُوذُ بِكَ مِنْ شُرُورِهِمْ

(అబూదాఊద్)

అనగా ఓ అల్లాహ్! మేము నిన్ను వారి సంకల్పములకు పోటీగా నిలుపుతున్నాము. వారి నుండి నష్టం వాటిల్లకుండా నీ శరణంను కోరుతున్నాము. ఈ దుఆలను ప్రస్తుతం అహ్మదీయులు తరచుగా చదవవలెను. శత్రువుల నుండి నష్టం కలుగకుండా అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక!

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పలు దుఆలను కూడ ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. మౌల్వీ నజీర్ హుసేన్ సఖా ఢిల్లీ గారికి ఒక ఉత్తరంలో దైవ సామీప్యం పొందు పద్ధతిని తెలుపుతు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు సూచించారు.

"అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు. ఇందుకు గల పద్ధతి ఏమనగా నమాజ్‌లో తమ కొరకు దుఆ చేస్తుండండి. పైపైన లేదా అనాలోచితంగా చదివే నమాజ్‌తో సంతోషపడకండి. సాధ్యమైనంత వరకు శ్రద్ధతో నమాజ్ చదవండి. శ్రద్ధ ఏర్పడనిచో ఐదు పూటలు ప్రతి నమాజ్‌లో అల్లాహ్ తఆలా సన్నిధిలో రకాత్ తర్వాత నిలబడి (రుకులో) ఈ దుఆ చేయండి.

"ఓ సర్వ శక్తిమంతుడైన, వైభవోపేతుడైన అల్లాహ్! నేను పాపిస్టున్ని. పాపపు విషం నా హృదయం, నరాలను ఎంతగా ప్రభావితం చేశాయనగా నేను శ్రద్ధతో, దుఃఖంతో నమాజ్ చదవలేక పోతున్నాను. నువ్వు తన కరుణ, దయతో నా పాపాలను క్షమించుము, నా లోపాలను విస్మరించుము, నా హృదయంను మెత్త బర్చుము, నా హృదయంలో తన వైభవం, తన భయం, తన ప్రేమను పూరించుము. తద్వారా దీని వలన నా కఠిన హృదయత్వం దూరమై నమాజ్‌లో శ్రద్ధ కలుగుగాక!"

దుఆ ఆమోదం కొరకు మనం దూరూద్ షరీఫ్‌ను కూడ అధికంగా చదవవలసిన అవసరమున్నది.

ఈ దుఆలన్నిటిని మనం హృదయపూర్వకంగా చేయుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక! తమ భాషలలో కూడ దుఆలు చేయండి. వారు నిజమైన రీతిలో నిస్సహాయ స్థితిలో ఉంటూ దుఆ చేయవలెను. ఈ దుఆలు హృదయపూర్వకంగా వెలువడవలెను. రమజాన్ అనుగ్రహాలు, శుభాలు ఎల్లప్పుడు కొనసాగుటకు దుఆ చేయండి.

మనందరిని, మన భావి తరాలను యుద్ధముల అగ్ని నుండి రక్షించుటకు, దాని తర్వాతి ప్రభావాల నుండి రక్షించుటకు చాలా దుఆలు చేయండి. ఈ యుద్ధం ఇప్పుడు ముంచుకొచ్చుకోవడమే కాక ప్రపంచ యుద్ధం మొదలైనదని అనిపిస్తుంది. కాని ప్రాపంచిక పాలకులకు దీని చింత లేనే లేదు. ఇటువంటి పరిస్థితులలో అహ్మదీయులు తమను తాము దేవునికి సమీపంగా చేర్చుకోవలెను. దుఆలలో నిస్సహాయత ఏర్పరచుకోవలసిన అవసరమున్నది. తద్వారా యుద్ధముల నష్టముల నుండి తప్పించు కోగలం. అల్లాహ్ తఆలా మానవత్వాన్ని రక్షించుగాక! తమ దుఆలలో తమ హక్కు చెల్లించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ- وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا- مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ- وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ- عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِی الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ- يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ- اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ-

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*